
# కలలూ - కన్నీళ్లూ



యామిని

"టెలిగ్రాం!" అన్న కేక విని కామేశం ఉలిక్కిపడి బయటకు చూసేడు ఏదో వింత ధ్వనిని విన్నట్లుగా.

ఆ ధ్వనికి నిమిత్తమైన, కాకీ యూనిఫారంలో ఉన్న పోస్ట్‌మాన్ తమ గుమ్మం ముందే సైకిలు స్టాండు వేయడం చూసి కంగారుగా లేచాడు కామేశం.

అతను కూర్చున్న రేకు కుర్చీ నేలమీద జరిగి కిర్రున చప్పుడు చేసి కామేశం ఎన్‌జీవో అంతస్తును నాలుగు కోళ్ళతో చాటింది.

టెలిగ్రాం ఏమై ఉంటుందా అనే ఆలోచనలో తాను సంతకం చేయడం. పోస్టుమాన్ సైకిలుతో వెళ్లిపోవడం. తను కవరు చించడం ఇవేమీ గుర్తే లేవు కామేశానికి. ఎర్రని కాగితం మడత విప్పి చూసేడు. నల్లని అక్షరాలుగల తెల్లని కాగితం అంటించిన పరుసలు. కారూన్ ట్రెయిన్‌లా అతని చూపు అక్షరాల మీంచి పరుగెత్తింది. ఆసాధారణమయిన వార్తలా కనిపించేసరికి మెదడు వెంటనే ప్రవేశం ఇవ్వలేదు. మరో రెండు సార్లు చదివేడు కామేశం. అర్థమయింది కాని......

కామేశానికి తన శరీరం తేలికయి పోతూన్నట్లనిపించింది.

గుండె వేగంగా కొట్టుకుంటూంది.

కళ్ళు చీకట్లు కమ్మేయి.

చుట్టూ భూమంతా రంగుల రాట్నంలా పది సార్లు గిర్రున తిరిగి నిలచింది. కాగితం అలుక్కుపోయినట్లుంది.

అక్షరాలు కనబడటం మాని వేశాయి.

కామేశం కళ్లు నులుపుకొని చూసేడు. అదే ఎర్రని కాగితం! అవే నల్లని అక్షరాలు! అదే అర్థాన్నిచే మాటలు!

అయినా నమ్మకం కుదరక మరో పది పదిహేను సార్లు చదివేడు.

ఏమీ మార్పు లేదు!

"తనకు లాటరీలో... రూపాయి టిక్కట్టు కొన్న లాటరీలో యాభై వేల రూపాయల ప్రైజా రావడమా! తన జాతకంలో ఇంత అదృష్టం ఉందా! ఇది కలా! నిజమా! కల కాదు కదా..."

కామేశానికోసారి చిన్నతనంలో వచ్చిన ఇలాంటి కల గుర్తుకు వచ్చింది. తాను బంగారు కొండమీద ఆడుకుంటున్నాడు. ఆడుకుంటూ క్రింద దొర్లుతూంటే ఒటలకు బంగారు దుమ్ము పట్టుకుంటూంది. అలా ఎంతసే

# కలలూ - కన్నీళ్లూ

ఏడుస్తున్నాడో తెలీదు. బామ్మ పిలుస్తే క్రిందికి దిగివచ్చేడు. "బామ్మా! నన్ను బంగారు కొండని పిలుస్తావుగా! వెన్నెలంగానే బంగారు కొండెక్కి వచ్చేను" అని చెప్పేడు సంతోషంగా. "ఏదిరా! నాకు చూపించు" అని అడిగింది బామ్మ. బామ్మ చెయ్యి పట్టుకొని తీసుకెళ్లి కొండమీదికి ఎక్కుతూంటే కాలుజారి క్రిందికి దొర్లిపోయాడు. కామేశం. మంచంమీంచి క్రిందికి దొర్లిపోయేడు. క్రింద పడ్డప్పుడు బెణికిన చెయ్యి నాలుగు రోజులకు గాని తగ్గలేదు. ఇది చిన్నప్పటి సంగతి.

కామేశం తలతిప్పి చుట్టూ చూసేడు. అక్కడక్కడ మన్నంరాలిన గోడలు. క్షయరోగిలా శిథిలమైన పుచ్చిన తలుపులు. ఇంటి ఎదురుగా మునిసిపాలిటీ చెత్తకుండీ ..ఇది తన ఇల్లే! ఏమి మార్పులేదు. అయినా మళ్లీ సందేహం కలిగింది. కామేశం కుడిచేత్తో ఎడమ చేతిని గిల్లి చూసుకున్నాడు.


ఆర్యన్ వారి

కళ్యాణి : గర్భవాతముతో బాధపడు స్త్రీలకు ఆరోగ్యము, సంతాన సౌభాగ్య ప్రాప్తి నొసగు టానిక్.

అమృతవల్లి సారస : రక్తమును శుద్ధిచేయు టానిక్. స్త్రీ పురుషులు అన్ని ఋతువులలోను సేవించవచ్చును.

తయారుచేయువారు :

ఆర్యన్ డ్రగ్సు కంపెనీ-తణుకు.

అన్ని మందుల షాపులలో దొరకును. A.P.



3 నెలలవరకు ఉచిత బహుమతి

స్త్రీల సౌందర్యము కాశ్మీర్ ఆర్టుచీరెలు, ఆకర్షణీయమైన సరికొత్త డిజైన్లు. రంగులలో సీజనులకు తాజాగా వచ్చినవి. పెద్ద సైజు. మావద్ద మాత్రమే ఉన్నవి. వెల డీలక్ 1 చీరె రూ 11/-లు 2 చీరెలు రూ 20/-లు 3 చీరెలు



రూ 28/-లు 4 చీరెలు రూ 36/-లు. రెండు లేక ఎక్కువ చీరెలు ఆర్డరిచ్చిన వారికి ఒక బ్లౌజు ముక్క ఉచితము. ఆర్డర్లు పోస్టు పార్సెలుద్వారా పంపబడును.

ARVIND AGENCIES. (A JW-22)
P. O. Box No. 1408, Delhi-6


దురుక్కుమంది.

"అబ్బా! ఇది కలకాదు"

అయినా ఎందుకైనా మంచిదని "లలితా!" అని పిలిచేడు కామేశం.

"వస్తున్నా!" అని పలికింది కాని లలిత రాలేదు.

"నిన్నే! పిలుస్తూంటే వినబడటంలా!" గట్టిగా అరిచేడు కామేశం.

"ఏమిటండీ!" అంటూ అన్నం కలుపుతూ గరిట చేతిలో ఉండగా అలాగే వచ్చేసింది లలిత.

"లలితా! నేన్నిద్రపోతున్నానా!" వెంటనే అడిగేడు కామేశం.

"ఏమిటండీ ఆ పిచ్చి ప్రశ్న!" లలిత తెల్లబోయింది.

"అడిగిన దానికి సూటిగా జవాబు చెప్పమని నీకు లక్షసార్లు చెప్పేను"

"లేదు మహానుభావా! మీరు నిద్రపోవటం లేదు" అని జవాబుచెప్పి మూతి తిప్పుకుంది లలిత.

"చూడు ఇదేమిటో చదువు" అని కామేశం టెలిగ్రాం ఆమె చేతికిచ్చేడు.

"టెలిగ్రామా! నా మొహం నాకిస్తారేమిటండీ చదవమని! నా కింగ్లీషు వచ్చా ఏమన్నానా. మీరు చెప్పండి! ఎక్కణ్ణుంచి! ఎవరికైనా ఒంట్లో బాగుండలేదా!" ఆందోళనగా అడిగింది లలిత.

"అయితే ఇక విను. నీకు మెల్లగా మెలమెల్లగా చెప్పాలి. అసలే గుండెజబ్బ."

"ఏమైంది? తొందరగా చెప్పండి." లలితకు నిజంగానే గుండె దడదడలాడడం మొదలు పెట్టింది.

కామేశం రెండునిమిషాలాలోచించేడు.

"సరే! నీకు ఓ వెయ్యిరూపాయలొస్తే ఏం చేస్తావ్?

"నన్నుచంపక తొందరగా చెప్పండి!"

"అడిగినదానికి సూటిగా జవాబుచెప్పమని నీకు లక్ష ఒక్కసారిచెప్పేను."

"ముందుమీరు నాలుగుజతల టెరిలిన్ బట్టలు కుట్టించుకోండి, నేనూ పిల్లలూకూడా బట్టలు కొనుక్కుంటాం. పిల్లలకు టానిక్కు లిప్పిద్దాం..."

"ఆగు! చాల్లే! ఐదువేలొస్తే ఏం చేస్తావ్?"

"మీరో మోటారుసైకిలు కొనుక్కుందురుగాని, తరువాత ఇల్లుకట్టుకొనేందుకు ఒకస్థలం కొనుక్కుందాం."

"పదివేలొస్తే?"

"అబ్బ! ఏమిటండీ అర్థంలేకుండా ఈ ప్రశ్నలూ! అసలు సంగతైనా కాలేదు, అసలు విషయం..."

"అదిగో! మళ్లీ..."

"సరే! ఇల్లుకట్టేసుకుందాం."

"నీ మొహంలా ఉంది. ఐదువేలల్లో అవీఇవీ కానిపారేశాక ఇంకా ఇల్లెక్కడొస్తుంది?"

"రానివ్వండి! ఏదో ఒకటి చేద్దాం."

"పాతికవేలొస్తే?"

"అబ్బ!..." అని మళ్ళీ "ఇల్లయిపోతుంది పాతికవేలల్లో." అంది. "యాభైవేలొస్తే?"

"ఎక్కణ్ణుంచి వస్తాయండీ?"

"విన్నామాటలే వద్దన్నాను."

"ఎందుకండీ ఇలా ఏడిపిస్తారు? డబ్బు కావాలిగాని అప్పుచేసుకొచ్చారా లేక ఏం?"

"ఇదేనన్నమాట నా ప్రశ్నకి జవాబు!"

"సరే బాబూ! అవి బ్యాంకులో వేసుకుందాము. మీరు ఈ పాడు ఉద్యోగం మానేద్దురు గాని మనం కాలిమీద కాలేసుకుని హాయిగా ఉందాం."

"ఆఁ! ఇప్పుడు విను. ఈ టెలిగ్రాం... ఈ ఎర్రని కాగితం... మనకు లాటరీలో యాభై వేల రూపాయలు వచ్చేయని తెలియజేస్తుంది ఇప్పుడు మనం అర లక్షాధికారులం"

"వేళాకోళం చెయ్యకండి! నిజంగానా!"

"నిజం నిజోడు."

"ఏడుకొండలవాడా! ఎన్నాళ్ళకు దయగలిగింది మామీద! వెంటనే నీ దర్శనం చేసుకుంటాము తండ్రీ!" అని చెదపట్టిన వెంకటేశ్వరుల వారి పటము పైపుతిరిగి గరిటె చేతిలో ఉండగానే రెండుచేతులూ జోడించి నమస్కరించింది లలిత. ఆమె కళ్లల్లో ఆమెకు తెలియకనే కన్నీళ్ళు నిండిపోయాయి.

"మనం ఎంత అదృష్టవంతులం లలితా! నాకిదంతా ఎంతో వింతగా కనబడుతూంది!"

"ఈ వేళ సెలవుపెట్టండి! పిండి వంట చేస్తాను మధ్యాహ్నం సినిమా కెళదాము.

"ఇప్పుడు! వచ్చింది టెలిగ్రాం మాత్రమే! డబ్బింకా రాలేదు, నాల్గైదు రోజులదాకా రాదు."

"పోనీలెండి, నా దగ్గర పది రూపాయలున్నాయి."

"లేదు లలితా! ఈ వేళ ఆఫీసు కెళ్ళాలి. చాలా అర్జెంటు పని ఉంది... కాని నిన్నటికీ ఇప్పటికీ, ఐదు నిముషాల ముందుకూ ఇప్పటికీ ఎంత తేడా ఉంది!... ఆ షేవింగ్ బాక్స్ ఇటు తీసుకురా!..." అని "ఈ వేళ ఎవడేం చేస్తాడో చూస్తాను" అని గొణుక్కున్నాడు కామేశం ఆఫీసు గుర్తొచ్చి.

హఠాత్తుగా కామేశానికి వేయి ఏనుగుల బలం వచ్చింది. లలిత ఉత్సాహంగా పెట్టెతెచ్చిచ్చి వంటింట్లోకి వెళ్ళిపోయింది. కామేశం గడ్డం గీసుకుంటూ అద్దంలో చూసుకున్నాడు. ఆశ్చర్యం! తన మీసంలో రెండు తెల్లని వెంట్రుకలుంటాయి!

ఏమయ్యేయో" ఎంత వెదకినా కనిపించలేదు కామేశానికి.

లలిత నేమియా పరమాన్నం చేసింది. అర్ధాంగితో ముచ్చటిస్తూ భోంచేసి ఆఫీసుకెళ్లే సరికి అరగంట ఆలస్యమయింది ఆఫీసుకు. అది కాక ముందురోజు తీసుకెళ్ళిన ఫైల్స్ ఏమీ చెయ్యకుండా అలాగే తీసుకురావాల్సి వచ్చింది. ఒక్కటికూడా చూడడం పడలేదు.

రోజూ అరగంట ముందుగావచ్చే కామేశం అరగంట ఆలస్యంగా రావడం ఆఫీసులో అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. అయినా ఎవరూ ఏమీ మాట్లాడలేదు. పన్నెన్నుపికర్లో వంగి తలా ఆఫీసులో ఒక టైప్ రైటరుమీద శబ్దం తప్ప మరే శబ్దమూ వినబడటంలేదు. పెద్ద తుఫానువచ్చి వెలిసినంత నిశ్శబ్దంగా ఉంది. కామేశంవచ్చి ఇంకా పూర్తిగా సీటులో కూర్చోకుండానే ప్యూను వచ్చి డిప్యూటి డైరెక్టరుగారు పిలుస్తున్నారని చెప్పేడు. కామేశం ఆఫీసరుగారి గదిలోకి వెళ్ళేడు.

స్ప్రింగ్‌తలుపు తోసుకొని లోపలికొస్తూంటే చూసి ముఖంబిగించి తల క్రిందికిదించుకొని ఏదో ఫైల్‌చూస్తూన్న ఆఫీసరు ఐదునిముషాలయినా తలెత్తలేదు. అటువంటి పరిస్థితుల్లో మామూలుగా "సార్!" అని చేతులు నలుపుకుంటూ నలభై ఐదుడిగ్రీల కోణంలో ముందుకు వంగేవాడు కామేశం. ఇప్పుడుమాత్రం "ఏమిటీయనకు తోటి ఉద్యోగస్తుణ్ణి మర్యాదచెయ్యాలనైనా తెలీదు!" అనిపించింది. చివరకు చికాకుపుట్టి ఆయన ఎదురుగాఉన్న కుర్చీలో కూర్చున్నాడు. ఆఫీసరు ఆశ్చర్యంతో కళ్ళజోడుతీసి ఓసారి నిప్పుల వర్షం కురిపించి మళ్లీ కళ్ళజోడుపెట్టుకొని తల వంచుకున్నాడు.

"ఆలస్యంగా వచ్చేవేం?"

"ఇంటిదగ్గర ఏదో అర్జెంటు పనిమూలంగా ఆలస్యమైందండి"

"ఏమిటోయ్ ఎప్పుడూ అర్జెంటుపని!... ఏ లీవు అప్లికేషనుచూసినా ఏదో అర్జంటుపని... ఏమిటా పని?"

"మీరు ఎవరి విషయమో నా దగ్గర మాట్లాడుతున్నారు. గతసంవత్సరంలో నాది పదిరోజుల లీవు తీసుకోక మిగిలిపోయింది. ఈ సంవత్సరంలో ఇప్పటిదాకా శలవు తీసుకోలేదు. నేను ఆలస్యంగా రావడం ఇదే మొదటిసారి ఈ సంవత్సరంలో!" కామేశం కంఠం ఆఫీసరు అహంకారాన్ని రెచ్చగొట్టింది. "సరే! నిన్న నేచెప్పిన ఫైల్స్ అన్నింటికి నోట్స్ తయారుచేశావా?"

"లేదు"

డిప్యూటీ డైరెక్టరుగారి ముఖం కందగడ్డయిపోయింది. నరాలు పొంగేయి. అయినా నిలదొక్కుకుంటూ "ఎందుకని?" అన్నాడు.

"చెప్పేను కదండీ అర్జెంటు పని ఉందనీ"

"ఏడవలేక పోయావ్? పీకు..."

"ఆగండి! ఎందుకలా నోరు పాడుచేసు



కోమలి

చిత్రం: పిరికెట్టి అచ్యుతరావు, పుల్లేటికుర్రు

కుంటారు? నేను గుమాస్తాని, మీరు ఆఫీసరు. నేనే ఆ మాటలంటే మీకు అంత బాగుండకపోవచ్చు"

"షటప్! ఎంత పనుంటే మాత్రం ఇంత ఇర్రెస్పాన్సిబుల్‌గా ఉంటావా? డిస్మిస్ చేస్తానో తెలుసా?"

"మిస్టర్! మర్యాదగా మాట్లాడుతూంటే మరి నెత్తెక్కుతున్నావ్! నువూ నౌకరువే. నేనూ నౌకరునే! నీ నుడి బాగుంది నీకు నాలుగైదొందలు ఎక్కువొస్తున్నాయ్. నువ్వేమో ఆఫీసులో లంచ్‌ముందు ఒకగంటా, తరువాత ఓ గంటన్నరా ఆఫీసు ఫాన్ క్రింద నిద్రపోతావ్. నేనింటి దగ్గర రాత్రికూడా నిద్ర లేకుండా ఫైల్స్ చూడాలి? నువ్వు ఇంటిదగ్గర పనులుకూడా ఆఫీసు ప్యూన్స్‌చేత చేయించుకుంటున్నావ్! నా కెవరు చేస్తారు? నీ బాబొచ్చి చేస్తాడనుకున్నావా? మర్యాద ఇచ్చి పుచ్చుకోడం నేర్చుకో! వస్తా" అంటూ తలుపు తోసుకొని కామేశం విసురుగా ఆఫీసరు గదిలోంచి బయటకు వచ్చేడు.

ఆఫీసరు గదిలో వెళ్లు కోపంతో గణగణా మ్రోగింది.

• • •

"ఏమిటండీ మొద్దునిద్ర! తొమ్మిదవుతూంది లేవండి!" కామేశం కళ్ళునలుపుకు లేచేడు. అంతా ఆశ్చర్యం! చుట్టూచూసేడు. ఆఫీసేమయిపోయిందీ? రాత్రి రెండుగంటలవరకూ చూసిన ఫైల్స్‌లో కాగితాలు గాలికి రెపరెపలాడుతున్నాయ్. ఒక్కసారి ఏదో గుర్తొచ్చింది.

"లలితా! ఏదీ ఆ టెలిగ్రాం ఏదీ?" అన్నాడు కామేశం అయోమయంగా. "టెలిగ్రాం ఏమిటండీ!" లలితకు ఏమీ అర్థంకాలేదు.

"అయితే అదంతా కలేనా!"

"ఏదండీ!"

చెప్పి లలితముందు లోకువ కావడం ఇష్టం లేక "ఏమీలేదు" అని గొణుక్కున్నాడు కామేశం. "కలలో బంగారుకొండకల... తనకు చిన్నతనంలో అటువంటి కల రానేలేదే! ఏమిటో..." తొందరగా స్నానంచేసి భోజనం కానిచ్చేడు కామేశం.

తల దువ్వుకుంటూ అద్దంముందు నిల్చున్నాడు కామేశం. నుదుటిమీంచి రెండంగుళాల వెనక్కుపోయిన జుట్టులో నాలుగోవంతు తెల్లబడింది. మీసంలో తెల్లబడిన వెంట్రుకలు రెండూ స్పష్టంగా కనిపిస్తున్నాయి.

నొక్కుకుపోయిన దవడల్లో, లోతుకుపోయిన కళ్ళల్లో, ఆర్పుకుపోతూన్న లలిత కళ్ళ కాంతుల్లో జ్వరంతో మూలుగుతూ మంచంమీద నీరసంగా పడుకున్న బాబిగాడి చూపుల్లో, కాలర్ చిరిగిన బుష్ షర్టులో, చివర చిరిగిన పాంటులో తన పదహారేళ్ళ గుమాస్తా సర్వీసు హృదయ విదారకంగా ప్రతిబింబిస్తూంది. సగం పగిలిన అద్దంలోంచి వెనుకకు వస్తూన్న లలిత కనబడింది. వెలలూడిన గోడకు జేరబడి లలిత చదువుతూన్న అవసరాల లిస్టును వినలేక, ఇంట్లో దేన్నీ చూడలేక, ఉంటాయా ఊడతాయా అన్నట్లున్న చెప్పుల్లోకి కాళ్ళు తోసి ఫైల్స్ సంచీలో పెట్టుకొని కళ్ళనీళ్లు నిండగా బయటకు నడిచేడు కామేశం.

ఆయుర్వేదము —

జాతీయ వైద్యము

భారతీయులకు దేశ, కాల పరిస్థితులకు అనుకూలించు వైద్యము ఆయుర్వేదము. పక్షవాతము, రక్తపోటు, నరముల బలహీనతలు, మొండి చర్మగత మేహములకు ఆయుర్వేద వైద్యము రూఢియైనది. వివరములు, ఉచిత సలహాలు పొందవచ్చును

ఇండియన్ మెడిసిన్ (సేల్సు) హౌస్, విజయవాడ—2.